www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 11 నవంబరు 2025
5
చిత్తూరు

కుప్పంలో పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన

- పలార్లపల్లి వద్ద 19 ఎకరాల్లో ఎఫ్ఎఫ్‌సి
- నేడు వర్చువల్ విధానంలో సీఎం ప్రారంభోత్సవం



ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మున్సిపాల్టీ పరిధిలోని పలార్లపల్లి వద్ద పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. కుప్పం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఎంఎస్ఎం పార్కుల ఏర్పాటు ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే గుడిపల్లి మండలం పోగురుపల్లి వద్ద ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయగా, శాంతిపురం మండలం తంబి గాని పల్లి వద్ద పరిశ్రమ ఏర్పాటుకు మరోపార్కు ఏర్పాటు చేశారు. ఇక రామకుప్పం మండలంలో ఎయిర్‌పోర్టుతో పాటు పరిశ్రమలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇదే క్రమంలో కుప్పం మున్సిపాలిటీ పలార్లపల్లి సమీపంలో సుమారు 19 ఎకరాల్లో ఎఫ్ ఎఫ్ సి ఏర్పాటుకు సంబంధించి మంగళవారం సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. రెండు రోజుల క్రితం కుప్పంలో 2200 కోట్ల రూపాయలతో ఏడు పరిశ్రమల ఏర్పాటుకు సీఎం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. దీని ద్వారా సుమారు 23 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాను న్నాయి. త్వరలోనే మరో 6,300 కోట్ల రూపా యలతో ఎనిమిది పరిశ్రమలు ఏర్పాటు కానుందని సీఎం ఇప్పటికే ప్రకటించారు. మొత్తంగా ద్రావిడ రాష్ట్రాల కూడలిలోని కుప్పం ప్రాంతం సీఎం చంద్రబాబుతో పారిశ్రామిక వాడగా ఎదుగుతోంది. కుప్పం ఇటు కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకి 130 కిలోమీటర్ల దూరం, అటు తమిళనాడు చెన్నైకు 250 కిలోమీటర్ల దూరంలో ఉండగా రైలుతో పాటు రవాణా సౌకర్యాలు మెండుగా ఉండడంతో కుప్పం ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు.

116 ఎకరాల్లో పరిశ్రమల స్థాపన

చిత్తూరుఅర్బన్: రూ.56.76 కోట్ల పెట్టుబడితో 116 ఎకరాలలో పరిశ్రమల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానం ద్వారా మంగళవారం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ -2025 సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా నుంచి ఎంఎస్ఎంఈ పార్కు, జిల్లా పరిధిలోని పార్కులను ఆన్‌లైన్ ద్వారా ఆవిష్కరించి, పునాదిరాళ్లు వేయనున్నారు. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఆవిష్కరణ, వెంకటాపురం, చిత్తూరు, ఇండస్ట్రియల్ పార్క్ ఆవిష్కరణ, వెంకటాపురం, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పునాదిరాయి వేడుక, పందర్లపల్లి, కుప్పం ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పునాదిరాయి వేడుక, పందర్లపల్లి, కుప్పం, ఎంఎస్ఎంఈ పార్క్ పునాదిరాయి వేడుక, చడల్ల గ్రామం, పుంగనూరు మండలం ఎంఎస్ఎంఈ పార్క్ పునాదిరాయి వేడుక, చడల్ల గ్రామం, పుంగనూరు మండలం ప్రారంభిస్తారని తెలిపారు.

తీవ్ర నిరాశ!

- పరామర్శించని పవన్ కల్యాణ్
- ఏనుగుల దాడిలో గాయపడ్డ అటవీ అధికారి ఆవేదన

సుకుమార్‌ను పరామర్శిస్తున్న డికె చైతన్య

ప్రజాశక్తి-పలమనేరు: గతంలో ఏనుగుల దాడిలో గాయపడిన ఫారెస్టు అధికారి సుకుమార్‌ను కనీసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించ డానికి కూడా రాకపోవడంతో వారికి తీవ్ర నిరాశ ను మిగిల్చింది.

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గంలో కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరం ప్రారంభానికి ముసలిమడుగుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచ్చేశారు. సెప్టెంబర్ నెలలో పలమనేరు ప్రాంతంలో హల్‌చల్ చేసిన ఒంటరి ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడి తిరుపతి నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పలమనేరు ఫారెస్ట్ అధికారి సుకుమార్ విషయం పాఠకులకు విదితమే. ఒంటరి ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడి ఇంకా పూర్తిగా కోలుకోలేని పరిస్థితిలో ఉన్న సుకుమార్ ఆదివారం ఉదయం ముసలిమడుగు ఎలిఫెంట్ హబ్‌కు విచ్చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలవడానికి వచ్చారు. దాదాపు 5 గంటల సమయం వేచి వున్న సుకుమార్‌కు చివరకు తీవ్ర నిరాశ మిగిలింది. కనీసం పవన్ కల్యాణ్ పరామర్శకు కూడా నోచుకోకపోవడంతో అతని కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటన నిమిత్తం ముసలిమడుగు ఎలిఫెంట్ హబ్‌కు విచ్చేసిన జనసేన రాష్ట్ర నాయకురాలు డీకే చైతన్య దృష్టికి ఏనుగు దాడి లో తీవ్రంగా గాయపడిన పలమనేరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్ విషయాన్ని ప్రజాశక్తి పలమనేరు విలేకరి తీసుకెళ్లారు. అతని సహాయంతో ఆమె సుకుమార్‌ను పరామర్శించారు. జరిగినది. జరిగిన సంఘటన గురించి పూర్తిగా ఆరా తీశారు. ప్రస్తుతం పరిస్థితిని పూర్తిగా తెలుసు కున్నారు. భయపడవద్దని ధైర్యంగా ఉండాలని భరోసా నింపారు. ప్రస్తుతం ఏదైనా చికిత్స అవసరమైతే బెంగళూరులోని తమ వైదేహి హాస్పిటల్‌కి వస్తే పూర్తిగా ఉచితంగా తన వంతు సహాయం చేస్తానని సుకుమార్ కు హామీ ఇచ్చారు.

కాంట్రాక్టు 2వ ఏఎన్ఎంలకు వేతనాలు పెంచాలి

ధర్నాలో యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు

ధర్నా నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎంలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఏపీ గవర్నమెంట్ కాంట్రాక్ట్ సెకండ్ ఏఎన్ఎం ల యూనియన్ ఆధ్వర్యంలో వేతనాలు పెంచాలని, పని భారం తగ్గించాలని సోమవారం డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండవ ఏఎన్ఎంల దగ్గర నుంచి అన్ని రకాల పనులు చేయించుకుంటూ వేతనాలు పెంచక పోవడం దారుణం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం మెడికల్ డిపార్టుమెంట్లో అమలు చేయకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇచ్చే వేతనాలు అంతంత మాత్రం ఉంటే సుదూర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేయడం దారుణం అన్నారు. వారు స్థానికంగానే పనిచేయాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ దానికి విరుద్ధంగా జిల్లాలో వ్యవహరించడం దారుణం అన్నారు. రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంచాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేసి యూనిఫామ్ డబ్బులు చెల్లించాలన్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు పని భారం తగ్గించి ప్రభుత్వం నిబంధనల ప్రకారం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి విజయలు మాట్లాడుతూ పనిభారం తగ్గించి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ వాళ్ల రిటైర్డ్ అయిన సందర్భంలో ఖాళీలను భర్తీ చేసే క్రమంలో ప్రస్తుతం అర్హులైన సెకండ్ ఏఎన్ఎం లతో భర్తీ చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై దృష్టి సారించి కృషి చేయాలని కోరారు. రేపు రాబోయే బడ్జెట్ సమావేశాల్లో వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్లో డిఎంహెచ్ఓకి వినతిపత్రం అందించారు.

నీటి కుంటలో పడి ఇద్దరు మృతి

- పశువులు శుభ్రం చేసేందుకు వెళ్లి ప్రమాదం
- కోటచేనులో విషాద ఛాయలు

మృతదేహాల వద్ద విలపిస్తున్న బంధువులు,

ప్రజాశక్తి- రామకుప్పం: ప్రమాదవశాత్తు నీటి కుంటలో జారిపడి ఇద్దరు యువకులు మృతి చెందిన దురదృష్టకర సంఘటన చిత్తూరు జిల్లా రామకుప్పం మండల పరిధిలోని కెంచన బళ్ళ పంచాయతీ కోట చేను గ్రామంలో చోటు చేసు కుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కోటచేనుకు చెందిన సుబ్బన్న కుమా రుడు గోవిందరాజు (30), వీర్నమల పంచాయతీ కుల్ల గానూరు గ్రామానికి చెందిన రామ్మూర్తి కుమారు డు సతీష్ (16) కోటచేను లోని తన అవ్వను చూసేందుకు గ్రామానికి వచ్చాడు. సోమవారం ఉదయం గ్రామ సమీపంలో ఉన్న నీటి కుంటలో పశు వులను శుభ్రం చేసేందుకు సతీష్ తన మామ గోవిందరాజుతో కలిసి వెళ్లారు. పశువులను శుభ్రం చేస్తూ ప్రమాదవశాత్తు సతీష్ నీటి కుంటలో పడిపోయాడు. సతీష్‌ను కాపాడేందుకు వెళ్లిన గోవిందరాజు సైతం ఈత రాక పోవడంతో ఇద్దరూ నీటి కుంటలో ఇరుక్కుపోయి మృతి చెందారు. కాగా సతీష్ ఇంటర్మీడియేట్ చదువు తున్నాడు. గోవిందరాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామంలో యువకుల మృతితో విషాద ఛాయలు అలముకున్నాయి. మండల టిడిపి అధ్యక్షుడు వెంకటరమణ, పత్రా నారాయణ తదితర నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చా రు. విషయం తెలుసు కున్న డిఎస్‌పి పార్థసారథి, సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ వెంకట మోహన్ తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరు కున్నారు. మృతదేహాలను వెలికి తీసి పోస్టు మార్టం నిమిత్తం కుప్పం ప్రభు త్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధ్యతగా పని చేయండి

- అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు
- అర్హులకు పథకాలు అందించాలి
- అండగా ఉంటా.. ఉద్యోగులకు కలెక్టర్ ఆదేశం

కలెక్టర్‌ను కలిసిన వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టర్ మురళీకృష్ణ, సిబ్బంది

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్, (యాదమరి): వ్యవసాయ అధి కారు లు బాధ్యత గా పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో కలెక్టర్‌ను జిల్లా వ్యవ సాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో వ్యవసా య సిబ్బంది కలెక్టర్‌ను సోమవారం మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది, అధికారులు, స్నేహపూరిత వాతావరణంలో పౌరులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. జర్నలిజం పేరుతో ఉద్యోగులను వేధించడం తగదని, అలా బ్లాక్ మెయిల్ చేసే విలేకరులపై తగిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటం, వారు బ్లాక్ మెయిల్‌కు గురి కాకుండా కార్యాలయ సిబ్బంది నిర్భయంగా పని చేసుకునే వాతావరణం కల్పించడం తన బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఇద్దరు స్థానిక పాత్రికేయులు కార్యాలయంలోని మహిళా ఉద్యోగులతో సహా ప్రభుత్వ ఉద్యోగులను పదేపదే బ్లాక్ మెయిల్ చేశారని, బెదిరించడానికి ప్రయత్నించారని తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారించి ఆ ఇద్దరిలో ఒకరు అక్రిడిటేషన్ కార్డు కలిగిన వారుగా గుర్తించి వారి కార్డును రద్దు చేశామన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఇద్దరు జర్నలిస్టులపై ఫిర్యాదులు అందాయని వాటిపై సమగ్ర విచారణ చేయాలని చిత్తూరు ఆర్డీవోను ఆదేశించామని పేర్కొన్నారు. వ్యవసాయ సిబ్బంది పారదర్శకంగా వారివారి విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పౌరులు, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తక్షణ పరిష్కారం చూపండి : కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్‌యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 301 అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ కె మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, కుసుమ కుమారి, కలెక్టరేట్ ఏఓ వాసుదేవన్ ,జిల్లా అధికారులు.వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

వికలాంగుల సంఘం వినతి

చిత్తూరు (యాదమరి): వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల సంఘం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ ఎస్ సమావేశ మందిరంలో వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయరామయ్య, జిల్లా అధ్యక్షులు లోకనాథ్ ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జయరామయ్య మాట్లాడుతూ వికలాంగులకు గత రెండున్నర సంవత్సరంగా కొత్త పెన్షన్లు ఇవ్వలేదని దీనివల్ల దరఖాస్తు చేసుకున్న ఎంతో మంది వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వికలాంగులకు బ్యాటరీ స్కూటర్స్ బ్యాటరీ సైకిల్ చదువుతో సంబంధం లేకుండా వయసుతో సంబంధం లేకుండా అందించాలని కోరారు. ఒకే పంచాయతీలో ఐదు స్కూటర్స్ 15 బ్యాటరీ సైకిల్ ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేసే ఎన్ఎంలు వికలాంగులకు సక్రమంగా వైద్య కిట్లు అందించడం లేదని ఫిర్యాదు చేశారు. వికలాంగులకు ఉపాధి హామీ నుండి ఉపాధి పనులు కల్పించాలని కోరారు. పూర్తిగా నడవలేని వారికి 15 వేల రూపాయలు పెన్షన్ అందించాలన్నారు. వికలాంగుల పెన్షనుకు ఎలిజిబుల్ ఉన్న సరే ఏఎన్ఎంలు డాక్టర్స్ పూర్తిస్థాయిలో సహకరించడం లేదన్నారు. రేషన్ షాపులో బియ్యం ఇంటి వద్దకు అందివ్వడం లేదని ఇంటి వద్దకే రేషన్ బియ్యం ఇప్పించాలని కోరారు. వికలాంగులకు నూతన రేషన్ షాప్ మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రేషన్ షాప్ వికలాంగులు విద్యార్హతలను బట్టి జిల్లాలో ఖాళీగా ఉన్న చోట ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చిత్తూరు రైల్వే స్టేషన్ లో రెండో ఫ్లాట్ ఫారం లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులు ఓపెన్ ఫంక్షనుకు దరఖాస్తు చేసుకున్న ఒక నెలలోపలే మంజూరు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘ సభ్యులు పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

యాదమరి: సమస్యలు పరిష్కరించాలని యాదమరి మండలం నుండి పి జి ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్ కు పలు సమస్యలపై పలువురు పత్రాలు అందించారు. యాదమరి మండలం మంగ దాన పల్లి గ్రామానికి చెందిన బి కోదండ రెడ్డి 144 ఓటేరిపల్లి రెవెన్యూలో సర్వేనెంబర్ 123/బిలో 2.05సెంట్ల భూమి తన అనుభవంలో ఉందని ఈ భూమిని రీ సర్వే నందు విలేజ్ సర్వేయర్స్ జాయింట్ ఎల్పిఎం నెంబర్ పెట్టడంతో తమకు వన్ బి రావడం లేదన్నారు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ అందడం లేదన్నారు. జాయింట్ ఎల్ పి ఎం నెంబర్ నుండి తొలగించి మా భూమి రికార్డులు సరిచేయాలని కలెక్టరుకు వినతిపత్రం అందించారు. కసిరాల గ్రామానికి చెందిన టి దేవదాసు భార్య లీలావతి తమకు ఇంటి జాగా లేదని రెవెన్యూ అధికారులకు పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోలేదని వాపోయారు. ఇంటి స్థలం ఇప్పించాలని వినతిపత్రం అందించారు. ఓటివారి పల్లి గ్రామపంచాయతీ చెందిన శాంతమ్మ తమ భర్త చనిపోయి రెండు సంవత్సరాల గడుస్తున్నా తనకు పెన్షన్ అందలేదని కసిరాల సచివాలయానికి ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నాము. అయితే ఇప్పటివరకు పింఛను అందలేదని ఫిర్యాదు చేశారు. యాదమరి మండల కేంద్రంలోని జగనన్న హౌసింగ్ కాలనీకి దారి సౌకర్యం లేదని దారి సౌకర్యం కల్పించాలని జగన్ కాలనీవాసులు కోరారు.

ఘనంగా సిపిబ్రౌన్ జయంతి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఉపకులపతి ఎం దొరస్వామి

ప్రజాశక్తి -గుడిపల్లి: ద్రావిడ విశ్వ విద్యాలయంలో ఎన్టీఆర్ క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లో సిపి బ్రౌన్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం దొరస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిపిబ్రౌన్ జయం తి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వ హిం చాలని ఆదేశించిందని తెలిపారు. సిపి బ్రౌన్ తెలుగు భాషకు విశేషమైన కృషి చేశారని కొనియాడారు. కడపలో లైబ్రరీకి సిపి బ్రౌన్ పేరును పెట్టారని తెలిపారు. సిపి బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవలనుండి విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని పిలుపు నిచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మన భారతీయుడు కానప్పటికీ సిపి బ్రౌన్ తెలుగు భాషకి విశేషమైన కృషి చేశారని తెలిపారు. ప్రధాన వక్త ప్రసారంగా సంచాలకులు ఆచార్య డివి శ్రవణ్‌కుమార్ మాట్లా డుతూ సిపి బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవ ఎనలేని వని కొనియాడారు. ఆయన పరిరక్షిం చకుంటే వేమన పద్యా లు, మన చరిత్ర, వసు చరిత్ర, భారత రామాయణం, భాగవతాలు నేటి తరానికి లభించేవి కావన్నారు. ముఖ్యంగా ఆయన చేసిన నిఘంటు వులు నేటికీ ఆదర్శప్రా యంగా నిలిచా యన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఇన్‌ఛార్జి కేశవమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

పలమనేరు బాలాజీకి ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారం

- ఖమ్మంలో ఘన సన్మానం
- పలువురు అభినందనలు

ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారం అందుకుంటున్న పలమనేరు బాలాజీ

ప్రజాశక్తి - పలమనేరు: ప్రముఖ కవి, రచయిత, పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ ఆదివారం ఖమ్మం జిల్లాలో ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో '2025 ఖమ్మం ఈస్తటిక్స్ జాతీయ సాహిత్య పురస్కారం'ను ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ లంకా శివరామ ప్రసాద్, డాక్టర్ రవి మారుత్, మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య చేతుల మీదుగా కవి, రచయిత, పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీ అందుకున్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలకు వచ్చిన తొంభై కవిత్వ సంపుటాలలో పలమనేరు బాలాజీ రాసిన 'లోపలేదో కదులుతున్నట్టు' కవితా సంపుటి 40 వేల రూపాయల ప్రధాన అవార్డుకు ఎంపికైన సందర్భంగా కవిని ఖమ్మంలో ఘనంగా సత్కరించారు. మనిషిని అర్థం చేసుకొని, మనసును శుద్ధి చేసుకుని, శాంతిగా ఓర్పుగా, మంచిగా, ప్రశాంతంగా, స్నేహపూర్వకంగా జీవించడమే ముఖ్యమని పలమనేరు బాలాజీ కవిత్వం చెబుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మానవ సంబంధాల చిత్రణ ద్వారా మెరుగైన మానవ సమాజ నిర్మాణం కోసం నిరంతరం తపించడమే తన కవిత్వం అని ఈస్తటిక్స్ నిర్వాహకులు , ప్రముఖ కవి, విద్యావేత్త , సామాజిక కార్యకర్త డాక్టర్ రవి మారుత్ అన్నారు. కథ కవిత్వం నవల, విమర్శ ద్వారా తెలుగు సాహితీ రంగానికి మూడున్నర దశాబ్దాలుగా తన రచనల ద్వారా విలువైన సాహిత్యాన్ని బాలాజీ అందించారని, అంతర్జాతీయ స్థాయిలో పలు పురస్కారాలను ఆయన అందుకోవటం అందుకు నిదర్శనం అని సాహితీవేత్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు ప్రసేన్, ప్రతిమ, సీతారాం, వంశీకృష్ణ, కుప్పిలి పద్మ, డాక్టర్ వెల్దండి శ్రీధర్, మువ్వా జయశ్రీ, ఝాన్సీ పాపుదేశి, ఒమ్మి రమేష్ బాబు, ముని సురేష్ పిళ్లై, శ్రీఊహ, కడలి, ప్రగతి, దేశరాజు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్, జి ఉమా మహేశ్వరరావు, కెవిమేఘనాథ రెడ్డి, తోట సుభాషిణి, రహీముద్దీన్, కపిల రాం కుమార్, పాల్గొన్నారు.

ఆగని ఏనుగుల దాడి



మామిడి తోటలను ధ్వంసం చేసిన ఏనుగులు

మామిడి, వరి, రాగి పంటలు ధ్వంసం

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలంలో ఏనుగుల దాడులు ఆగడం లేదు.. నిత్యం ఏనుగులు రాత్రి పడగానే రైతుల పొలాలపై పడి విధ్వంసం సృష్టించి తీవ్ర నష్టం కలిగిస్తు న్నాయి. ఏనుగుల దాడిలో భాగంగా సోమవారం తెల్లవారు జామున పులిచెర్ల మండలం కమ్మపల్లి గ్రామ పంచాయతీ లోని వ్యవసాయ పంటలపై ఏనుగు ల గుంపు దాడి చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం నుంచి బయలుదేరి వచ్చిన 16 ఏనుగుల గుంపు కమ్మపల్లి సరిహద్దులోని వ్యవసాయ పంట పొలాలైన పడి మామిడి, వరి, రాగి పంటలపై దాడి చేసి తొక్కి ధ్వంసం చేశాయి. ఈ దాడిలో సుధాకర్ నాయుడు, మనోజ్ కుమార్ రెడ్డి, రామిరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, మోహన్ రెడ్డిలకు చెందిన పంటలు నాశనం అయ్యాయి. అటవీ శాఖ అధికారులు నష్టపోయిన రైతులను పరామర్శించారు. నష్టపరిహారం అందేలా చేస్తామని తెలిపారు.

టెన్తు పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి -సోమల: సోమల మండలంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న ఉన్నత పాఠశాలలను మదనపల్లి డివైఈవో లోకేశ్వర్ రెడ్డి సోమవారం పరిశీలించి పలు సూచనలు, సలహాలను అందించారు. పెద్ద ఉప్పరపల్లి సోమల కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించే కేంద్రాలుగా ఎంపిక చేశారు. పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు. డెస్కులు. ఫ్యాన్లు లైట్లు భద్రత తదితర అంశాలను పరిశీలించి మరికొన్ని సూచనలను ప్రధానోపాధ్యాయులకు అందించారు. సమ్మేటివ్1 పరీక్షలను విద్యార్థులు ఏ విధంగా రాస్తున్నారో స్వయంగా తరగతి గదులలోకి వెళ్లి పరిశీలించారు.

పెరుగుతున్న ఒత్తిడి

- జిల్లాలో 1043 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ
- విద్యావాలంటీర్ల ఊసేలేదు..



ప్రజావక్తి -చిత్తూరు అర్బన్: విద్యా వ్యవస్థలో సమూల మార్పులు ప్రభుత్వ విద్యాలయాల్లో బోధన పద్ధతుల్లో మార్పులు, నాణ్యమైన విద్య అంటూ కుటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో 14 వందల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసినా..ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు ఆలస్యం, 1043 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారు. మరో వైపు బోధనేతర పనులు యాప్‌ల తంటలు తప్పడం లేదు. డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం సన్నబియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ ఎక్కడో స్టాక్ పాయింట్ వద్ద నుండి ఉపాధ్యాయులు పాఠశాలలకు చేర్చేందుకు నానాతంటాలు పడాల్సి వస్తోంది.

1043 పోస్టులు ఖాళీ

జిల్లాలో 1043 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోచుకోకపోవడంతో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రమోషన్లకు నోచుకోవడం లేదు. రెండో సారీ మెగా డీస్సీ నిర్వహిస్తామని చెబుతున్న ప్రభుత్వం అప్పటి వరకు విద్యావాలంటీర్లను నియమిస్తామన్న హామీ అమలు నోచుకోకపోవడంతో ప్రభుత్వ విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసేంత వరకు విద్యావాలంటీర్లను నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

టెట్ అవసరమా?

2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాలకి మించి సర్వీసు ఉంటే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)పాస్ కావాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వుల నుండి ఉపాధ్యాయులను మినహాయించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. దేశంలో చాలా రాష్ట్రాలు లాంటి ఉపాధ్యాయ సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేశాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని విద్యాహక్కు చట్టానికి సవరణలు చేసి టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతున్నాయి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు పోస్టుల భర్తీ చేసేంతవరకు విద్యావాలంటీర్లను నియమించడంతో పాటు టెట్‌ను ఉపాధ్యాయులను మినహాయింపు ఇవ్వాలని, బోధనేత కార్యక్రమాలు మినహాయించడం, బోధన పద్ధతుల్లో మార్పు వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడతాయి. నాడు నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పాఠశాల అదనపు గదులు, ప్రహరీ గోడలు అసంపూర్ణంగా ఉన్న ఇతర నిర్మాణాల కోసం నిధులు కేటాయించి పూర్తి చేయాల్సిన అవసరముంది.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఐరాల: ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పది సచివాలయాల నుంచి వచ్చిన గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన ఐరన్ కాల్షియం, విటమిన్ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో 30 మంది గర్భిణులు హాజరయ్యారు. వారిలో ఆరుగురికి హైరిస్క్ ప్రెగ్నెన్సీగా గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డప్ప, సూపర్ వైజర్, స్టాఫ్, గర్భిణులకు స్కానింగ్, రెగ్యులర్ హాస్పిటల్ చెకప్, ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీ, వంటి అంశాలపై అవగాహన నిర్వహించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కలిగిన గర్భిణులు తప్పనిసరిగా ఆశా కార్యకర్త గర్భస్థ పరీక్షలు, ప్రసవానికి వెళ్లాలని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రెడ్డప్ప, సూపర్‌వైజర్ చిన్నమ్మ, హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం, ల్యాబ్ టెక్నీషియన్ ఆశా రుద్దీన్, ఫార్మసిస్ట్ జయలక్ష్మి, స్టాఫ్ నర్స్ ప్రసన్నమత, ఎంఎల్‌హెచ్‌పి లు, ఏఎన్ ఎమ్‌లు పాల్గొన్నారు.

రొంపిచర్ల: రొంపిచర్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యం లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌ను సోమవారం నిర్వహించారు. గర్భిణులకు రక్తపోటు, హృదయ స్పందన, గర్భిణులు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి అవగాహన కల్పిస్తూ ప్రతినెల గర్భిణులు రక్త పరీక్షలు వైద్యపరీక్షలు, చేసుకుని రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలన్నారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి, ఆసుపత్రి ప్రసవాలను గురించి వివరించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వో ఉమ్మిత్త్, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం అందిస్తున్న దృశ్యం

గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమ వారం ప్రధానమంత్రి సురక్షిత మాతృ అభియాన్‌లో భాగం గా మహతి ఫౌండేషన్ సహకారంతో గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాలిని గర్భిణులకు అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలు, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపారు. సకాలంలో వైద్య పరీక్షలు చేసుకుని పోషకాహారం తీసుకుంటూ రక్తహీనతను నివారించు కోవాలని ప్రసవాలు ఆస్పత్రిలో కాన్పులు చేసుకోవాలని సూచించారు. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భవతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. హెల్త్ ఎడ్యుకేటర్ స్వాతి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత తల్లిపాల విశిష్టతను వివరించారు. మహతి ఫౌండేషన్ వారు ప్రతినెల గర్భిణులకు అందిస్తున్న ఉచిత పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు, వారి బృందం, డాక్టర్ శాలిని, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: వైద్య సేవల సహాయార్థం లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం కోసం చిత్తూరు ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు సీఆర్ రాజన్, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అనురాధ, నాయకులు సుబ్బానాయుడు, మోహన్ రాజ్, గిరి, సీఎం విజయ పాల్గొన్నారు.

సిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పట్టణంలోని రంగాపురం క్రాస్ వద్ద నూతనంగా నిర్మించిన సిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆయన్ను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షుడు ఆర్వీ బాలాజీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న, టిడిపి నాయకులు, ఆర్‌బిసి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, రూపేష్, మదన్, కిరణ్, జగదీష్, శీను, చిన్ని, మంజునాథ్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ఎస్‌వీసీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ శాఖలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. వెంకటేశులు అధ్యక్షత వహించారు. సీనియర్ విద్యార్థులు కొత్త విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి: తహసీల్దారు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ షబ్బీర్ బాషా కోరారు. సోమవారం తహశీల్దారు కార్యాలయంలో పలువురు వీఆర్వోలు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీదారి సమస్యను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులు సమర్పించిన ఆధారాలతో నిర్ణీత సమయంలోగా పరిశీలించి తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి బాబు, సర్వేయర్ లావణ్య, పలువురు వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

రైతు సంఘాలను పెంచాలి : టిడిపి

ప్రజాశక్తి -బంగారుపాళెం: రైతు సంఘాలను పెంచాలని టిడిపి మండల అధ్యక్షుడు ధరణి ప్రసాద్ అన్నారు. సోమవారం రైతు ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు హేమచంద్ర నాయుడు, ఏఎంసి ఛైర్మన్, ఉప సర్పంచ్ లోకనాథం నాయుడు, మాజీ సర్పంచ్ నిర్మలమ్మ గౌడ్, పలువురు రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా మణి, వినోద్

ప్రజాశక్తి-కుప్పం: రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా కుప్పం మండలం చెక్కు నత్తం కు చెందిన మణి, మున్సిపాలిటీ పరిధిలోని కమతమూరు కు చెందిన వినోద్ నియమితులయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వం పది కార్పొరేషన్లకు నూతన కమిటీలను ఏర్పాటు చేయగ మొదలియార్ కార్పొరేషన్ లో 15 మందిని నియమించగా అందులో కుప్పం ప్రాంతానికి చెందిన ఇద్దరికి అవకాశం లభించింది.

మాజీ ఎంపీటీసీపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - చౌడేపల్లి: మాజీ ఎంపీటీసీపై దాడిచేసిన వారిపై చర్య తీసుకోవాలని బాధితులు కోరారు. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం కాటి పేరి గ్రామం వద్ద సొసైటీ సభ్యుల భూములలో కొంతమంది దున్నుతుండగా మాజీ ఎంపీటీసీ భాస్కర్ ప్రశ్నించగా ఆయనపై పెద్ద అల్లుడు, వెంకటరమణ, గంగిరెడ్డి, జయశంకర్, రాజమ్మ తదితరులు దాడికి పాల్పడి కులం పేరుతో దూషించారని, మాజీ ఎంపీటీసీ భాస్కర్ పై కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం శిక్షించాలని ఎస్సీ సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు.

రోడ్డు సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జోకుపాలెం గ్రామంలో రోడ్డుకు మధ్యలో పశువుల కొట్టం ఏర్పాటు చేయడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయి. గ్రామానికి చెందిన కృష్ణప్ప భార్య పార్వతమ్మ రోడ్డుకు అడ్డంగా పశువుల పాకను వేసి పశువులను పెంచుతూ వస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, పలుమార్లు విన్నవించినా వినిపించుకోలేదని చివరికి గత్యంతరం లేక బాధితులు ఈ విషయాన్ని కలెక్టర్‌కి ఫిర్యాదు రూపంలో పంపించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ వీఆర్వోలు రాజేష్, భరణి బైరెడ్డిపల్లి పోలీసు సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ నాగరాజ్, రామకృష్ణ, కానిస్టేబుల్ రంజిత్‌లతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి వెరిఫికేషన్ నిర్వహించారు. బాధితుల వద్ద నుండి రాతపూర్వక ఫిర్యాదు స్వీకరించారు. స్పందించిన వారు సోమవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దాము, వీఆర్వోలు రాజేష్, భరణి, సిబ్బంది అక్కడికి చేరుకొని రోడ్డుకు అడ్డంగా ఉన్న పాకను శుభ్రం చేయించారు. జోకు పాలెం వీధి రాకపోకలకు అంతరాయం కలగకుండా శాశ్వత పరిష్కారం తీసుకున్న రెవెన్యూ సిబ్బందికి ఆ వీధి వాళ్లు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. దీనికి శాశ్వత పరిష్కారంగా సిసి రోడ్ నిర్మించాలని వారు వారి అడగగా ఈ విషయాన్ని ఎంపీడీవో ద్వారా శాశ్వత రోడ్డు నిర్మించేలా ఉన్నత అధికారులకు తెలియజేస్తామని వారు హామీ ఇచ్చారు.

సిపి బ్రౌన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

తెలుగు భాషా పరిరక్షణకు నడుం బిగించాలి

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): సిపి బ్రౌన్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ తెలుగు భాషా పరిరక్షణకు నడుం బిగించాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాథం నాయుడు కోరారు. సోమవారం కళామందిరంలో బ్రౌన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీతాన్ని, జీవితాన్ని తెలుగు భాష అభివృద్ధికి వెచ్చించిన బ్రౌన్‌ను తెలుగు ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకొని భాషా రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్రౌన్ జయంతిని ప్రభుత్వం నిర్వహిం చడం అభినందనీయమని, అదే స్థాయిలో భాషా రక్షణకు పూను కున్నప్పుడే బ్రౌన్ కు నిజమైన నివాళి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి త్రివేణి, నాగహర్షిత, ఝాన్సీలకు బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప,మాధవరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, భాస్కర రామారావు, సాహిత్య, ప్రమీల పాల్గొన్నారు.

పలమనేరు:సిపి బ్రౌన్ జయంతి ని పురస్కరించుకొని సిపి బ్రౌన్ జయంతిని శ్రీ వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా ఎం. వెంకటేశులు అధ్యక్షతన తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. నందీశ్వరయ్య, అధ్యాపకులు, సుబ్బయ్య నాయుడు, బాలాజీ, కిరణ్ బాబు, రాజేష్, ఇంతియాజ్తర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

కంటి ఆపరేషన్‌కు 25 మంది ఎంపిక

ప్రజాశక్తి -బంగారు పాళ్యం: 25 మంది కంటి ఆపరేషన్ ఎంపిక య్యారని చెన్నై శంకర్ నేత్రాలయ నిర్వా హకు లు మురళి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మండలం నుండి 45 మంది పాల్గొనగా 25 మందికి కంటి సమస్యలను గుర్తించి వారికి చెన్నై శంకర్ నేత్రాలయంలో ఉచితంగా ఆపరేషన్లు చేసి కంటి అద్దాలు ఇవ్వనున్నట్టు కంటి సమస్యలు ఉన్నవారు ప్రతినెల రెండవ సోమవారం ఈ కేంద్రంలో పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

ఆలయ కుంభాభిషేకంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: గుడిపాల మండలం ఎఎల్‌పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన వినాయక స్వామి ఆలయ కుంభాభిషేక వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, అతని తండ్రి జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు పాల్గొన్నారు. నూతన ఆలయంలో ఎమ్మెల్యే, తండ్రితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే, ఆయన తండ్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బా నాయుడు, ప్రధాన కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, నాయకులు బాలాజీ నాయుడు గుర్రప్ప, రఘుపతి నాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ. ఐదు లక్షల బీమా చెల్లింపు

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ, బిరుగుండ్లపల్లి తండాకు చెందిన స్వామి నాయక్ భార్య పార్వతమ్మ (50) టిడిపి కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. టిడిపి అధిష్టానం సూచనల మేరకు సోమవారం ఐదు లక్షల రూపాయల బీమా చెక్కును మృతురాలి కుటుంబానికి నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఏ. రవి రెడ్డి, రమేష్ రెడ్డి, రంగనాథం, విజయ్ కుమార్, మణి, ఆనంద్ శెట్టి, శివ కుమార్ పాల్గొని స్వామి నాయక్ కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు.

'దత్తత అవగాహన' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -చిత్తూరు (యాదమరి): దత్తత తీసుకోవడానికి బలోపేతం చేయడం, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు కుటుంబాలు అందించే దిశగా చిత్తూరు కలెక్టర్, మెజిస్ట్రేట్ సుమిత్ కుమార్ సోమవారం కలెక్టర్ కలెక్టర్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసి డిఎస్ అధికారి వెంకటేశ్వరి, జిల్లా బాలల సంరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండలంలోని మిట్టపల్లి వద్ద వున్న శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రధాన రహదారి నుండి ఉపాధి హామీ, శ్రీ శక్తి భవనం కార్యాలయాల వద్దకు సోమవారం పది లక్షల రూపాయల వ్యయంతో నూతన సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేసి కూటమి నేతలు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, నరసింహులు, విజయకుమార్ రెడ్డి, ఆంజప్ప, కేశవరెడ్డి, శ్రీనివాసులు, పాపన్న పాల్గొన్నారు.

కోర్టు వ్యవహారాలలో జోక్యం వద్దు..

తహశీల్దారుపై ఆర్‌డీవోకు ఫిర్యాదు

ప్రజాశక్తి -విజయపురం: కోర్టులో విచారణలో ఉన్న భూ వ్యవహారంలో తహశీల్దార్ కలుగజేసుకుంటూ టీడీపీ నేతలకు అనుకూలంగా తనను బెదిరించి స్టేట్‌మెంట్ తీసుకున్నారంటూ విజయపురం మండలం సామిరెడ్డి కండ్రిగకు చెందిన ముకుందరెడ్డి సోమవారం చిత్తూరు పబ్లిక్ గ్రీవెన్స్‌లో ఆర్డీవో అనుపమకు సోమవారం ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందించి తనకు న్యాయం చెయ్యాలని కోరారు.

వైసీపీలో నా భర్తకు అవమానం: ఎంపిటిసి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన తన భర్త పేట ధనంజయులు రెడ్డి కి తీవ్ర అవమానం జరుగుతోందని వెదురుకుప్పం మండలం నల్లవెంగనపల్లె ఎంపీటీసీ సుజాత తెలిపారు. సోమవారం మీడియాకు చెప్పిన వివరాలు ఎమ్మెల్యే హోదాలో నారాయణస్వామి ఒకసారి తన భర్తను పార్టీ నుంచి బహిష్కరణకు గురి చేశారని గుర్తు చేశారని, ప్రస్తుతం సమన్వయకర్త కృపాలక్ష్మి హయాంలో మళ్లీ నిష్కారణంగా బహిష్కరణకు గురి చేశారని ఆరోపించారు. తాను రెండు రోజుల్లో ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు. మరో ముగ్గురు ఎంపీటీసీ లు రాజీనామా చేస్తామని తనతో టచ్ లో ఉన్నారని వెల్లడించారు.

పేదలంటే చంద్రబాబుకు చిన్న చూపే: వైసిపి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి- పూతలపట్టు: 'పేదలంటే చంద్రబాబుకు ఎప్పుడూ చిన్న చూపే... పేదలు ఎప్పుడూ ప్రభుత్వ కార్యకలాపాల పైనే ఆధారపడుతుంటారు.. కానీ పేదలకు పొందాల్సిన ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణలు చేసి తన అను చరులకు లబ్ధి చేకూర్చడం చంద్రబాబు నైజమని వైసిపి పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త సునీల్ కుమార్ ఆరోపించారు. మండలంలోని సంజీవని పల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన కోటి సంతకాల కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలలు రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు, పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిన ఎంబిబిఎస్ విద్యను పేదల దరికి చేర్చాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పిపిపి విధానంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు సన్నా హాలు చేస్తున్నారని తెలిపారు. మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని వైసీపీ ప్రభుత్వం పిపిపి విధానాన్ని అడ్డుకోవడంలో భాగంగా కోటి సంతకాల సేకరణ చేపడుతున్నారన్నారు. ఈనెల 12న పూతలపట్టులో నిర్వ హించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాబు రెడ్డి, కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజారత్నం రెడ్డి, ఎమ్మెస్ మనీ, ఖాదరవల్లి, ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచర్ల: రొంపిచర్ల మండలం బొమ్మయ్య గారి పల్లి గ్రామ పంచాయతీ రామచంద్రపురం కాలనీలో వైసిపి జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కోట వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయాలని కూటమి ప్రభుత్వం యత్నిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడం ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలకు పెండింగ్ బిల్లులను మంజూరు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సైపుల్లా ఖాన్, నూరేష, ఇజాజ్, రవికుమార్, కిషోర్, రఫీ, మస్తాన్, ఇషాక్ అలీ, నరసింహా

రాజు, రియాజ్, ఫరీద్, ఖాజావల్లి, ముబారక్, బాబు, నరేష్, డి రవికుమార్ పాల్గొన్నారు.

జడ్జిని కలిసిన ఎన్‌హెచ్‌ఆర్‌సిసిఎఫ్ బృందం

ప్రజాశక్తి-పలమనేరు: చిత్తూరు డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ భారతిని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ సభ్యులు సోమవారం చిత్తూరు లీగల్ సర్వీస్ అథారిటీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్, నేషనల్ ప్రెసిడెంట్ మాదేశ్ మాట్లాడుతూ తమ సంస్థ ప్రజలకు చట్టాల పైన అవగాహన కల్పించడం, స్కూల్స్, కాలేజీలలో మానవతా విలువలకు సంబంధించిన విలువలపై అవేర్నెస్ ప్రోగ్రాం , సెమినార్లు ఏర్పాటు పై అవేర్నెస్ ప్రోగ్రాం , సెమినార్లు ఏర్పాటు చేస్తోందన్నారు. విలేజ్ అవేర్నెస్ క్యాంప్స్, బ్లడ్ క్యాంప్స్, ఫుడ్ డొనేషన్ క్యాంప్స్, గత లోకదాలత్‌లో పుంగనూరు కోర్టులో 13 కేసులు తమ సంస్థ ద్వారా పరిష్కరించామని, సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. సంస్థ స్థాపించి ఒక సంవత్సరం అయిన సందర్భంగా సంస్థ ఆన్యువల్ ప్రోగ్రాంకు చీఫ్ గెస్ట్‌గా రావాలని ఆహ్వానించారు. జడ్జి ఆ సంస్థ చైర్మన్ సభ్యులను అభినందించారు. మంచి సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మాదేశ్ తో పాటు నేషనల్ అడ్వైజర్ ఎండి రిజ్వాన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సలీం భాష నేషనల్ మీడియా ఆఫీసర్ మహబూబ్ బాషా చిత్తూర్ డిస్టిక్ ఉమెన్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ సల్మా చిత్తూర్ డిస్టిక్ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ రఫీ పుంగనూరు ప్రెసిడెంట్ అన్సర్ బాష పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు: డిఎస్‌పి

ప్రజాశక్తి- పలమనేరు: ఏదైనా ఒక సంఘటనపై తప్పుడు సమాచారం, ప్రచారం చేస్తే చర్యలు తప్పవని డీఎస్పీ డేగల ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం పలమనే రు మండలంలోని ముసల మడుగులో నిర్వహించిన కుంకీ ఏనుగుల శిబిరం ప్రారంభించి తిరుగు ప్రయాణంలో, సుమారు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో, హెలిపాడ్ వైపు ప్రయాణిస్తుండగా, పలమనేరు మండలం పెంగరగుంట పంచాయతీ పరిధిలోని ఇందిరా కాలనీ గ్రామానికి చెందిన గుట్ట హేమలత (31), ఆమె భర్త జగన్నాథ నాయుడు , కొంతమంది మహిళలు, గ్రామస్తులు పవన్ కల్యాణ్ ను చూడటానికి రోడ్డు పైకి వచ్చారని ఆ సమయంలో గ్రామస్తుల మధ్య తోపులాట జరిగి హేమలత ప్రమాదవశాత్తూ కింద పడిపోయారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను పైకి లేపి రోడ్డుపక్కన కూర్చోబెట్టారన్నారు. ఆమె ఎడమ కాలుకు నొప్పిగా ఉందని చెప్పడంతో, మొదట పోలీస్ వాహనంలో తరలించి, అనంతరం 108 అంబులెన్స్ ద్వారా పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి పంపించారని తెలిపారు. అక్కడ వైద్యులు పరిశీలించి, ఎడమ కాలు మోకాలి కింద స్వల్ప గాయం ఉన్నట్లు తెలిపారని, అయితే, కొంతమంది మీడియా ఛానల్స్ ద్వారా పవన్ కల్యాణ్ కాన్వాయ్ వాహనం ఆమె కాలి మీదుగా వెళ్లిందని తప్పుడు వార్తలు ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం అని, నిరాధారం అని , ఏ కాన్వాయ్ వాహనం ఆమెను ఢీ కొట్టలేదని, ఆమె కాలిపై ఎక్కలేదుని తెలిపారు. మీడియా మిత్రులు దీన్ని గమనించి ఈ ఘటనపై ఎలాంటి తప్పుడు ప్రచారం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం: ఎమ్మెల్సీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి-గుడిపల్లి: పార్టీ బలోపేతమే లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గుడిపల్లి మండలం బేగ్గిలిపల్లి గ్రామ పంచాయతీలో టిడిపి సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ టిడిపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు పనిచేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి నాయకుడు చంద్రబాబు అహర్నిశలు పని చేస్తున్నారన్నారు. అలాంటి నాయకుని నాయకత్వంలో పని చేయడం అందరి అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ పంచాయతీ టిడిపి బలోపేతానికి అహర్నిశలు పని చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. వ్యక్తిగత విభేదాలు లేకుండా పార్టీ కోసం పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షు లు సుబ్రమణి, టిడిపి దేవస్థానం కమిటీ సభ్యులు శాంతారామ్, మాజీ జెడ్పిటిసి బేటప్ప నాయుడు, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బాబు నాయుడు, ఏఎంసి ఛైర్మన్ రాజు, టిడిపి ముఖ్య నాయకులు హేమంబర్ గౌడు, గోవిందరాజులు, విసురేష్, తులసి, ఉదయ్‌కుమార్, బాలాజీ, ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో వైసీపీ నేతల చేరిక

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మున్సిపాలిటీ తంబిగానిపల్లికి చెందిన జగదీష్, సతీష్ లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్ ఆధ్వర్యంలో వైసిపి నేటి టిడిపిలో చేరిన సతీష్, జగదీష్ లకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, పీకేయం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పార్టీ కండువాతో స్వాగతం పలికారు. కుప్పం ప్రతాభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని కుప్పం అభివృద్ధిలో తాము భాగస్వాములు కావాలని పార్టీలో చేరుతున్నట్లు యువకులు పేర్కొన్నారు. కుప్పం ప్రాంత నిరుద్యోగ యువత కోసం ఎన్నో పరిశ్రమలు తీసుకు వస్తున్న సీఎం చంద్రబాబు తోనే కుప్పం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వ రాజు,కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ సురేష్, నాగేంద్ర పాల్గొన్నారు.

పెదిరెడ్డి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి-చౌడేపల్లి: మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఏ కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లిలో హరినాథరెడ్డి ఇంట్లో జరిగిన వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీనాథరెడ్డి మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. దుర్గ సముద్రంలో మృతుడు గోవిందప్ప కుటుంబాన్ని పరామర్శించి అదే గ్రామంలోని బెడ్ రెస్ట్ లో ఉన్న పార్టీ కార్యకర్త శంకరప్పను పరామర్శించారు. వీరితోపాటు చిట్టిరెడ్డిపల్లి, చౌడేపల్లి, పుదిపట్ల ,చింతమాకులపల్లి పెద్ద ఎల్లకుంట్ల వెంగళపల్లి దిగుపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి కార్యకర్తలకు ఓదార్పును అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి ఉపాధ్యక్షుడు, చౌడేపల్లి జడ్పిటిసి దామోదర్ రాజు, రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ , మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి పార్టీ ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకటరమణ, ఆ పార్టీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి-పెద్దపంజాణి:మండలంలోని నేలపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి మృతికి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి, ఆయన సతీమణి రేణుకరెడ్డి దంపతులు తమ సంతాపాన్ని తెలిపారు. జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి రోజా రెడ్డి సోదరుడు వేణుగోపాల్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న వారు మండల టీడీపీ నాయకులుతో కలిసి నేలపల్లి గ్రామానికి చేరుకోని వేణుగోపాల్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, టిడిపి మండల నాయకులు మురహరి రెడ్డి,సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీరాములు, నాగిరెడ్డి, కృష్ణా రెడ్డి, చెంగారెడ్డి, చలపతి, హరి, లింగాపురం సర్పంచ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION)-CUM-JUDICIAL FIRST CLASS MAGISTRATE: NAGARI
I.A. No. 256 OF 2025, O.S.NO.5 OF 2025

BETWEEN:
1. Shaik Ghouse Mohamadeen
2. J. Basheer ...Plaintiffs

AND:
1. K.Lakshmaiah,
2. J.Venkateshan,
3. Smt Mangamma ...Defendants

SUMMON AND NOTICE TO DEFENDANTS/RESPONDENTS. No:2 & 3:

1. D2/R2: J.Venkateshan, son of P.Janikiraman, Hindu, aged about 45 years, residing at Masjid Street, Keelapattu, Nagari Mandal, Chittoor District, A.P.

2. D3/R3: Smt Mangamma, wife of Govindarajulu, Hindu, aged about 54 years, residing at Ramapuram Village, Gundrajukuppam Post, Nagari Mandal, Chittoor District.

The Plaintiff filed a suit against you for declaration of our title and for consequential relief of permanent injunction and for recovery of possession of the plaint schedule properties, the above suit and I.A. are posted for your appearance before this Hon'ble Court on:**12.12.2025** in person or through your advocate at about 10:30 am, and file your objection if any otherwise the matter will be decided Ex-Party.

Date of hearing: 12.12.2025

Sri K. MURALI REDDY, B.Com., M.A., M.B.A., L.L.M.,
Sri T. Venkatesh, B.A., B.Ed., B.L.,
Advocates/Puttur/Nagari.
Contact.No: 9849979898.

క్రైం న్యూస్

లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

వ్యక్తి మృతి

ప్రమాదంలో మృతి చెందిన ప్రభాకర్

ప్రజాశక్తి-పూతలపట్టు: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ముందు వెళుతున్న లారీని ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి జిల్లా టీఎన్ కండ్రిక గ్రామానికి చెందిన ప్రభాకర్ (41) తమిళనాడు కాట్పాడిలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలోని పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ వద్ద వాహనం అదుపు తప్పి ముందే వెళుతున్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ కృష్ణమోహన్ పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో డ్రైవరు మృతి

ప్రజాశక్తి -యాదమరి: అనుమానాస్పద స్థితిలో డ్రైవరు మృతి చెందిన సంఘటన సోమవారం మండల పరిధిలోని పెరుమాళ్ పల్లె గ్రామం సమీపంలోని ఐటీసీఎల్ ప్లాంట్ ఎదుట చోటు చేసుకుంది. యాదమరి మండలం,180 మజరా కొట్టపల్లి గ్రామానికి చెందిన జె బాబు (35) ఐటీసీఎల్ సంస్థలో ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం 8.30 గంటలకు డ్యూటీకి వెళ్లిన బాబు, డీజిల్ ట్యాంకర్ ను ఐటీసీఎల్ ప్లాంట్ వద్ద నింపి, ప్లాంట్ ఎదుట ఉన్న పార్కింగ్ ప్రాంతానికి తరలించే సమయంలో అకస్మాత్తుగా వాహనాన్ని ఆపి, స్టీరింగ్ మీద వాలి కుప్పకూలాడు. అక్కడే వున్న సహోద్యోగి చంద్రశేఖర్ వెంటనే బాబును యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న వైద్యులు పరిశీలించి బాబు మృతి చెందాడని ప్రకటించారు. ఈ ఘటనపై యాదమరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరణానికి గల నిజమైన కారణం దర్యాప్తులో తెలియాల్సి వుంది.

మూడు వాహనాలు ఢీ

డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి -విజయపురం (నగరి): మండల పరిధిలోని తడుకు పేట వద్ద జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం మూడు వాహనాలు ఢీకొన్నాయి. పోలీసుల కథనం మేరకు కంకరలోడ్డుతో వెళుతున్న టిప్పర్ తడుకుపేట వద్ద ఎదురుగా వచ్చే కారును తప్పించబోయి రోడ్డు పనుల్లో ఉన్న జేసీబీని వేగంగా ఢీకొంది. జేసీబీ పక్కనే ఉన్న క్రేన్‌ను ఢీకొనడంతో మూడువాహనాలు ఛిద్రమయ్యాయి. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్‌కి స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డు పనుల్లో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి ఇలాంటివి సంభవించకుండా హైవే అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

ఘనంగా ఆలయ సంప్రోక్షణ

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం ఆవుల పల్లి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో బాలాలయ, సంప్రోక్షణ కార్యక్రమాలను ఈనెల 8, 9, 10 తేదీలలో ఘనంగా నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో రాజగోపుర సంప్రోక్షణ, ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించి కార్యక్రమాలను ఘనంగా చేశారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే సాయం

ప్రజాశక్తి -పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట పంచాయతీ గుడ్లంవారిలోపల్లికి చెందిన కె నారాయణ కుమార్తె డాక్టర్ కె యమున, ఎంఫార్మసీ పిహెచ్‌డి ఈ మధ్యనే పూర్తి చేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ఉన్నత చదువులు చదవాలని ఉన్న ఆసక్తిని గమనించిన ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ఉన్నత విద్య చదవాలని అందుకు తగ్గ సహాయ సహకారాలు అందిస్తానని చెప్పి అన్ని విధాల నాకు సాయం చేశారని యమున తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను వారి స్వగ్రామంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే చేసిన సాయం మరువలేనిదని తెలిపారు. ఆమె కర్ణాటకలోని మైసూరులో ఉన్న జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈమె తన చదువు మధ్యలో ఆగిపోతుందేమోనన్న ఆందోళనతో ఉన్న సమయంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆమెలో ఉన్న ప్రతిభను గుర్తించి సాయం అందించారు.

తేజశ్రీని అభినందించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-కుప్పం: అండర్ 14 రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన కుప్పంకు చెందిన శ్యామల కృష్ణంరాజు దంపతులకు కుమార్తె తేజశ్రీని సోమవారం టిడిపి నేతలు అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఇటీవల జిల్లా స్థాయి లో నిర్వ హిం చిన యోగ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైంది.

IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) EXCISE :: CHITTOOR
O.S.NO. 631 OF 2023

Between
Bank of India, Chittoor ..Plaintiff
And
Mohanamma and another ..Defendant

NOTICE TO THE DEFENDANTS 1 AND 2

To
1.M.Mohanamma,
W/o. Murugesh Manivasan
2. M.Gunasekhar,
S/o. Murugesh Manivasan
Both are residing at D.No.21-144/4 Kodigutta road, T.Chavatapalle Village, D.Venganapalle Post, Chittoor Mandal and District

Please take notice that the above suit in **O.S.No.631/2023** filed by the plaintiff's against you for recovery of the suit amount with interest and costs. The said case is stands posted on **26-11-2025** for your appearance. If you do not ie **26-11-2025 at 10.30** AM either in appear on the date person or through an advocate, the matter will be decided exparte.

Sd/- **G.ANANDA REDDY**
Advocate for the Plaintiff
Chittoor, Date: 10.11.2025

IN THE COURT OF THE II ADDL., CIVIL JUDGE (JUNIOR DIVISION),CHITTOOR
O.E.P.NO. 159 OF 2024
O.S.NO. 438 OF 2020

Between:
A.R.Madhu
...Petitioner/ Decree Holder
And:
G.Sankar Naidu
.....Respondent/Judgment Debtor

NOTICE TO JUDGMENT DEBTOR UNDER ORDER 21 RULE 22 C.P.C

To
G.Sankar Naidu, S/O G.Venkata Swamy Naidu,residing at D.No. 21-137/53, Indiramma colony, via Kodigunta, Chavatapalli Post, Chittoor corporation, Chittoor Dt.,

It is hereby brought to your notice that the above named Petitioner/Decree Holder filed above Execution petition. The Execution petition is posted for your appearance of **19-11-2025**, so that you are hereby ordered to appear before the Court on **19-11-2025 at about 10.30 A.M.** either in person or through pleader and answer the said execution petition, failing which the matter will be heard and determined in your absence.
(B.O.)

Sd/- **C.K.RAGHU,**
Advocate for Petitioner